MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 19-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## పునరావాసం.. వివాదాస్పదం

### పెద్దకొత్తపల్లి మండలం బాచారంలో శాశ్వత ఆవాసం



- గిరిజనుల తరలింపుపై పార్టీలు, ప్రజా సంఘాల అభ్యంతరం
- అడవి బిడ్డలపై కుట్రలను సహించబోమని ప్రకటనలు

**నాగర్‌కర్నూల్, (క్రైమ్ మిర్రర్):**

నాగర్‌కర్నూల్ జిల్లా, నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు నుంచి చెంచులను మైదాన ప్రాంతాలకు తరలింపు ప్రక్రియ క్రమంగా వివాదాస్పదం అవుతోంది. ఒకవైపు మౌలిక వసతులతో కూడిన ఆవాసాలు, ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వడంతో పాటు దాన్ని అభివృద్ధి చేసే బాధ్యత కూడా తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. మరో వైపు వందల ఏళ్లుగా నల్లమలనే నమ్ముకొని జీవనం గడుపుతున్న అడవి బిడ్డలను మైదాన ప్రాంతాలకు తరలించడాన్ని పర్యావరణవేత్తలు, ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

అడవితో ముడిపడిన చెంచుల జీవితాలను వేరు చేసి, తల్లీ బిడ్డల వంటి పేగు బంధాన్ని తెంచేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని భారత రాష్ట్ర సమితి, తెలంగాణ జాగృతి ప్రకటించాయి. ఈ నేపథ్యంలో చెంచుల భవిష్యత్తు నల్లమలలోనా, మైదాన ప్రాంతాల్లోనా అన్నది సందిగ్ధంగా మారింది.

పునరావాసానికి వెళ్లడంపై చెంచు సంఘాల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతుండటంతో మున్ముందు పరిస్థితి ఎలా మారబోతోందన్న అంశం ప్రశ్నార్థకమైంది.

మిగతా 2లో

**పునరావాసానికి బాచారం సిద్ధం**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులోని ఐదు గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించేందుకు పెద్దకొత్తపల్లి మండలం బాచారం ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ప్రస్తుత అక్కడ ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. పునరావాసం పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో అధికారిక పత్రాలు అందజేస్తారనే సమాచారంతో రెవెన్యూ శాఖ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. లబ్ధిదారులకు ఐదెకరాల చొప్పున అందించాల్సిన భూమిని చదును చేస్తున్నారు.

## ప్రాణం తీసిన ఆన్‌లైన్ గేమింగ్

**దుండిగల్ తండాలో మధ్యప్రదేశ్ యువకుడు ఆత్మహత్య**



దుండిగల్, ఏప్రిల్ 18: ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలై విలువైన ప్రాణాలు తీసుకుంటున్న ఘటనలు మరొకటి వెలుగుచూసింది. ఆన్‌లైన్ గేమ్‌లో డబ్బులు పోగొట్టుకున్నాననే మనస్తాపంతో భార్య తిడుతుందనే భయంతో ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సోంపాల్ (32) ఉపాధి నిమిత్తం నగరానికి వలస వచ్చి దుండిగల్ తండా-2లో నివాసం ఉంటున్నాడు. వృత్తిరీత్యా డ్రైవర్ అయిన సోంపాల్‌కు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడే అలవాటు ఉంది. ఈ క్రమంలో ఇటీవల ఆన్‌లైన్ గేమ్‌లో సుమారు రూ.30 వేలు పోగొట్టుకున్నాడు. దీంతో ఈ విషయం తన భార్యకు తెలిస్తే తిడుతుందనే ఆందోళనకు లోనయ్యాడు. భయం, మనస్తాపం తోడు కాడంతో ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫ్లోరోసిస్ కన్నీళ్లు ఆగాలంటే.. సాగునీటి కల సాకారం కావాల్సిందే!

- తరతరాల ఫ్లోరైడ్ శాపం నుంచి విముక్తి ఎప్పుడు?..
- శివన్నగూడెం రిజర్వాయర్‌పై ప్రజా యుద్ధం!
- బిడ్డల భవిష్యత్తు కోసం.. భూముల పచ్చదనం కోసం.. మనమంతా ఒక్కటవుదాం
- రాజకీయాల కోసం కాదు.. మన జీవన హక్కు కోసం: ఇ.ఎల్.వి భాస్కర్ పిలుపు

3లో



# సామాన్యుల పొట్టకొడుతూ.. వాణిజ్య దుకాణాలకు వెసులుబాటు

క్యూర్ పరిధిలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ 'చట్టం' అందరికీ సమానం అన్న సూత్రానికి విరుద్ధంగా సాగుతోంది.. సామాన్యుడు రోడ్డు పక్కన చిన్న డబ్బా పెట్టుకుంటే బుల్డోజర్లు దింపే అధికారులు, అదే ఫుట్‌పాత్‌ను పార్కింగ్ స్థలంగా మార్చుకున్న బడా వాణిజ్య సముదాయాల జోలికి వెళ్లడం లేదు..గడిచిన కొద్ది రోజులుగా ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు పేరుతో సాగుతున్న 'స్పెషల్ డ్రైవ్' చర్చనీయాంశంగా మారాయి. రోడ్డు పక్కన తోపుడు బండ్లు, చిన్న చిన్న డబ్బాలు పెట్టుకుని జీవించే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముందస్తు నోటీసులు లేకుండానే బుల్డోజర్లతో వారి సామాగ్రిని ధ్వంసం చేస్తూ సామాన్యుల ఉపాధిని దెబ్బ తీస్తున్నారు. కానీ అదే రహదారిపై భారీ విస్తీర్ణంలో ఉన్న వాణిజ్య సముదాలు (కమర్షియల్ కాంప్లెక్స్‌లు), మల్టీప్లెక్స్‌లు షోరూంల సంగతి వచ్చే సరికి అధికారుల వేగం మందగిస్తోంది. అనేక భవనాలు తమ సెల్లార్ పార్కింగ్‌ను గోదాములుగా మార్చుకుని కస్టమర్ల వాహనాలను ఫుట్‌పాత్‌లపైనే పార్కు చేయిస్తున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు.బడా వ్యాపారుల వద్ద 'చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం, పేదలపై మాత్రం బుల్డోజర్లతో విరుచుకుపడుతుండడం వెనుక భారీ స్థాయి మామూళ్ల దందాతో కూడిన ద్వంద్వ నీతి ఉందనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రద్దీగా ఉండే రోడ్లు, నడక దారులను ఆక్రమించి అక్రమంగా వెలిసిన దుకాణాలు, నిర్మాణాలు, తోపుడు బండ్లను నిర్దాక్షిణ్యంగా తొలగించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఫుట్ పాత్ ల ఆక్రమణలపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం ఈ మేరకు తాజా సర్క్యులర్ (నెం. 999/టీపీఎస్ /హెచ్ఓ /జీహెచ్ఎంసీ/ 2026/ 236) విడుదల చేసింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు మార్జిన్లను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఫుట్ పాత్‌లను వాటి అసలు స్థితికి తీసుకురావాలని ఆదేశించింది. హైకోర్టు





ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అక్రమారులపై కఠినంగా వ్యవహరించాలని, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పేదవాడికి ఒక రూల్ బడాబాబులకు మరో రూలా? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పక్షపాతం లేకుండా ఆక్రమణలన్నింటినీ తొలగించాలన్న డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి. పేదలపై బుల్డోజర్లను పంపిస్తూ.. మాముళ్ల మత్తులో బడా వ్యాపారస్తుల విషయంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. క్యూర్ (జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ) పరిధిలో ఫుట్‌పాత్ వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు ఇటూ జీహెచ్ఎంసీ విభాగాలు విరుచుకుపడుతున్నాయి. అయితే అదే రీతిలో పలు వ్యాపార సంస్థలు సైతం ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పాదచారులకు, వాహనాలకు ఇబ్బందులు కల్గించే విధంగా ఇబ్బందులు కల్గిస్తున్నా అలాంటి విషయంలో ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి వ్యాపార సంస్థల నుంచి కొందరు ట్రాఫిక్ పోలీసులు నెలవారి మాముళ్లు కూడా తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

# పునరావాసం.. వివాదాస్పదం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని నాగర్‌కర్నూల్, కర్నూల్, నల్గొండ, గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో దాదాపు 2.75 లక్షల హెక్టార్లలో నల్లమల అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. పులులు, చిరుతలకు ఈ ప్రాంతం అనువుగా ఉంటోంది. నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ గణాంకాల ప్రకారం ప్రతీ ఏటా పులుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అభయారణ్యం పరిధిలోని చెంచు పెంటలు, శ్రీశైలం ప్రధాన రహదారి వెంట ఉన్న గ్రామాల్లో నివసిస్తున్న వారిని మైదాన ప్రాంతాలకు తరలించి, వన్యప్రాణుల స్వేచ్ఛా జీవనానికి ఆటంకం లేకుండా చూడాలని అటవీశాఖ అనేక ప్రణాళికలను రూపొందించింది. దాదాపు పదేళ్ల నుంచి ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. పులుల సంచారం అధికంగా ఉన్న తాటిగుండాల, కొల్లంపెంట, వటవర్లపల్లి, కుడిచింతలబైలు ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 1,088 కుటుంబాలకు మైదాన ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్ణయించాయి. ఆ కుటుంబాలకు ఫేజ్-1 కింద శాశ్వత పునరావాసం కల్పించేందుకు కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం, బాచారం సోషల్ ఫారెస్టును ఎంపిక చేశారు. ఇక్కడ మౌలిక సదుపాయాలతో పక్కా ఇళ్లు, ప్రతీ చెంచు కుటుంబానికి ఐదెకరాల భూమి ఇచ్చేందుకు కార్యాచరణను రూపొందించారు. ఇప్పటికే 70 శాతం పనులను దాదాపు పూర్తి చేశారు. మొదటి విడతలో తాటిగుండాల, కొల్లంపెంట, గ్రామాల నుంచి 417 కుటుంబాలు, మిగతా గ్రామాలను కలుపుకొని మొత్తం 1,088 కుటుంబాలు గ్రామసభల ద్వారా పునరావాసానికి అంగీకారం తెలిపినట్లు అటవీశాఖ అధికారులు ప్రకటిస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. అడవిని వీడేందుకు వారితో నిర్బంధంగా సంతకాలు చేయించుకున్నారని, చెంచుల సంతకాలను ఫోర్జరీ చేశారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

# లోడి నిశాంత్ సైనిక స్కూల్ కు ఎంపిక



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగి లోడి రామకృష్ణ గౌడ్ రెండవ కుమారుడు లోడి నిశాంత్ కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ సైనిక స్కూల్ కు ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా పలువురు నిశాంత్ ను అభినందించారు.

# పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

▢ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనకల్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించినారు. సాదా బైనమా దరఖాస్తులు క్రమబద్ధీకరణ ఫైల్స్ అన్నింటిని పారదర్శకంగా పూర్తి చేయుటకు ప్రతి లబ్ధిదారుని ఫైలు సమగ్రంగా విచారణ చేసి భూభారతి చట్టం- 2025 మరియు తదుపరి వచ్చిన జీవోల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు .సర్వే మరియు సరిహద్దుల చట్టం, 1923 ప్రకారం రీ సర్వే మండలంలోని తొమ్మిది గ్రామాలలో నిర్వహిస్తున్నందున సీలింగ్ భూమిలో దీర్ఘకాలంగా అనుభవదారుగా ఉండి కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టాలు మంజూరీ చేయుటకు ప్రభుత్వ ఆదేశముల ప్రకారం వెంటనే రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయవలెనని కలెక్టర్ అన్నారు. శ్రీరామ ఎల్లమ్మ, భర్త నరసయ్య ఎర్రపహాడ్ గ్రామ వాసి 2009 లో సర్వే నెంబరు 92 లో ఎకరం భూమిని కొనుగోలు చేసి సాదా బైనమా దస్తావేజు క్రమబద్ధీకరణ కొరకు 2020 లో దరఖాస్తు చేసుకున్నారు. క్రమబద్ధీకరణ ఫైలు పెండింగ్ లో ఉన్నందువలన తహసిల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ని కలవగా వెంటనే ఆమె ఫైలు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయుటకు సిబ్బందిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలు ధిక్కరణ.. ఆర్డీవోకు జైలుశిక్ష

మణికొండ/ శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 18 : న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించిన కేసులో రాజేంద్రనగర్ ఆర్డీవో కె.వెంకట్‌రెడ్డికి నెలరోజుల సాధారణ జైలు శిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధిస్తూ.. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు వెలువరించారు. శంషాబాద్ మండ లం పెద్దషాపూర్ గ్రామంలోని 74 ఎకరాల భూమికి సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదంపై న్యాయస్థానం అందించిన ఆదేశాలను ఆర్డీవో బేఖతారు చేశారని విచారణలో వెల్లడైంది. అంతేకాకుండా ఆర్డీవో వెంకట్‌రెడ్డి ప్రవర్తనను తీవ్రం గా పరిగణించి వివాదంపై నిష్పాక్షికంగా, న్యాయంగా పరిష్కారం జరిగేలా చూడటానికి ఈ విషయాన్ని అతని నుంచి ఉపసంహరించుకుని సమర్థుడైన మరో ఆర్డీవోకు అప్పగించాలని న్యాయమూర్తి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు.

# ఫ్లోరోసిస్ కన్నీళ్లు ఆగాలంటే.. సాగునీటి కల సాకారం కావాల్సిందే!

- తరతరాల ఫ్లోరైడ్ శాపం నుంచి విముక్తి ఎప్పుడు?..
- శివన్నగూడెం రిజర్వాయర్‌పై ప్రజా యుద్ధం!
- బిడ్డల భవిష్యత్తు కోసం.. భూముల పచ్చదనం కోసం.. మనమంతా ఒక్కటవుదాం
- రాజకీయాల కోసం కాదు.. మన జీవన హక్కు కోసం: ఇ.ఎల్.వి భాస్కర్ పిలుపు



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల ప్రజల దశాబ్దాల కల, తరతరాల కన్నీటి వ్యథ అయిన సాగునీరు, స్వచ్ఛమైన తాగునీటి సాధన కోసం 'ఈఎల్వీ ఫౌండేషన్' అధినేత భాస్కర్ గళమెత్తారు. 20 ఏళ్లు చాలదా? ఇంకా ఎంతకాలం ఈ నిరీక్షణ?" అంటూ ఆయన సంధించిన ప్రశ్న ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. వందల ఏళ్ల ఫ్లోరైడ్ కష్టాలు, తరతరాల నిరీక్షణ, ఎన్నో పోరాటాలు జరిగినప్పటికీ, మన పొలాలకు సాగునీరు, మన బిడ్డలకు స్వచ్ఛమైన తాగునీరు అందాలనే, కల నేటికీ ఎందుకు సాకారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శివన్నగూడెం రిజర్వాయర్ విషయంలో జరుగుతున్న జాప్యం, మన ప్రాంత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోందని, ప్రస్తుత 436.40 మీటర్ల లెవల్ కొనసాగిస్తే, డిండి కాలువకు సరిపడా నీరు అందదని ఆయన సాంకేతిక అంశాలతో సహా వివరిస్తున్నారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టాన్ని 440 మీటర్లకు పెంచితేనే, పంపింగ్ ద్వారా డిండి కాలువకు, తద్వారా ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరుగుతుందని, లేనిపక్షంలో నీటి ప్రవాహం తగ్గి, ఈ ప్రాంతం మళ్లీ ఎడారిగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది కేవలం రాజకీయాల కోసం చేస్తున్న పోరాటం కాదని, మన బిడ్డల భవిష్యత్తు కోసం, మన జీవన హక్కు కోసం చేస్తున్న యుద్ధమని భాస్కర్ స్పష్టం చేశారు. రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ వంటి ప్రాంతాలను సస్యశ్యామలం చేయవచ్చని, 2027 డిసెంబర్ నాటికి, ఈ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. మన గళం వినిపిస్తేనే, అందరం కలిసికట్టుగా పోరాడితేనే ఈ ప్రాజెక్టులు ముందుకు సాగుతాయని, స్వచ్ఛమైన నీటి కోసం, పచ్చని పొలాల కోసం ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో శివన్నగూడెం ప్రాజెక్ట్ పైలాన్ వద్ద, మీటింగ్ ఏర్పాటు చేసిన ఆయన, మీడియాతో మాట్లాడారు. పోరాటం కోసం అందరూ సంసిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు..

# పిండిప్రోలులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఖమ్మం వరంగల్ రహదారిపై రైతులు రాస్తారోకో



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామ సమీపంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై రైతులు ఆందోళనకు దిగారు, రాస్తారోకో నిర్వహించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇక్కడ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మొక్కజొన్నలు కొనుగోలు చేసిందని తాళ్లచెరువు బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ వెంకటనారాయణ ,బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు,బిల్లగిరి ధనుంజయరావు, తెలిపారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు మొక్కజొన్నలను మధ్యదళారులకు, విక్రయించి నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమ సందర్భంగా బీఆర్ఎస్ రైతు సంఘం నాయకులు, కట్టెల పాడు గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ చిర్ర చిన్నారి, కృష్ణయ్య జక్కుల వీరన్న మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలాసలో ఘనంగా 8వ పోషణ్ పక్వాడా పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తల్లి, పిల్లల అనుబంధం, అభివృద్ధి మైలురాళ్లపై అవగాహన.ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పోలాస సెక్టార్ పరిధిలోని గ్రామ పంచాయతీలో సర్పంచ్ మిల్కూరి శంకరయ్య అధ్యక్షతన 8వ 'పోషణ్ పక్వాడా' కార్యక్రమం ఘనంగా జరిగింది. సీడీపీఓ మమత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. సీడీపీఓ మమత మాట్లాడుతూ.. గర్భధారణ నుంచి తొలి 1000 రోజులు పిల్లల మెదడు, శారీరక ఎదుగుదలకు అత్యంత కీలకమన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, మొబైల్స్ కు దూరంగా పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు నేర్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. బొమ్మల తయారీ, ఇసుకతో ఆటల వల్ల పిల్లల మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. పిల్లల ఎత్తు, బరువులను ఎప్పటికప్పుడు గమనిస్తూ లోప పోషణను అరికట్టాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్లు మాట్లాడుతూ.. తప్పుడు ఆహారపు అలవాట్ల వల్లే బీపీ, షుగర్ వంటి వ్యాధులు వస్తున్నాయని, సకాలంలో పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. అనంతరం పోషకాల ప్రాముఖ్యతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, హెల్త్ సూపర్ వైజర్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజశ్రీ, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



# తిరుమలాపూర్‌లో ఘనంగా 'పోషణ్ పక్వాడా' వేడుకలు గర్భిణులకు సీమంతాలు.. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ (పి డి) మొదటి అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' (పోషణ పక్షోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలను కన్నుల పండువగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ (జఱూరా) వీర లక్ష్మి, సూపర్ వైజర్ జానకి, గ్రామ సర్పంచ్ కాష అంజలి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, మరియు ఎదిగే చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, దాని ప్రాముఖ్యతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు సూచించారు.ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్లు ఎండి. లాల్ బి, కె. హరిత, ఆశా కార్యకర్తలు వసంత, ఉమా, మంగ లతో పాటు ఆయాలు, బాలింతలు, గర్భిణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందరి సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎల్.బి. నగర్ మెట్రో స్టేషన్ వద్ద భారీగా నిషేధిత హ్యాష్ ఆయిల్ స్వాధీనం

- ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాము
- ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్

**ఎల్బీనగర్ ఏప్రిల్ 18, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఎల్.బి. నగర్ పోలీసులు గురువారం సాయంత్రం ఎస్ ఓ టి ఎల్.బి. నగర్ పోలీసుల సహాయంతో జరిపిన మెరుపు దాడిలో సుమారు 2.11 కిలోల నిషేధిత హ్యాష్ ఆయిల్‌ను తరలిస్తున్న ముగ్గురు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాము అని ఎల్బీనగర్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాలకు చెందిన కొర్రా ప్రవీణ్ కుమార్, బింగు ఖారా మరియు రాజేయ ఖారా అనే వ్యక్తులు పాడి కృష్ణారావు (ప్రస్తుతం పరారీలో ఉన్నాడు) అనే వ్యక్తి సూచనల మేరకు, విశాఖపట్నం నుండి హైదరాబాద్‌కు హ్యాష్ ఆయిల్‌ను సరఫరా చేసేందుకు వచ్చి ఎల్.బి. నగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని వాసవి బస్ స్టాప్ వద్ద కస్టమర్ల కోసం వేచి చూస్తుండగా, ఎల్.బి. నగర్ ఎస్.ఐ. ఎం. మల్లయ్య బృందం మరియు క్లూస్ టీమ్ సంయుక్తంగా దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాము అని అన్నారు. నిందితుల నుండి ₹10 లక్షలకు పైగా విలువైన 2.11 కేజీల హ్యాష్ ఆయిల్, మూడు మొబైల్ ఫోన్లు మరియు ₹4,000 నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితులపై ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించాము అని తెలిపారు.



# తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ఉద్యమకారులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హైదరాబాద్ సెక్రెటరీ భవనం ముట్టడి లో భాగంగా ఖమ్మం నుండి ఉద్యమకారులు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు . తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని రెండు నెలల్లో అమలు చేయాలని గౌరవ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది ఈ నెల 23వ తారీకు రెండు నెలల గడువు ముగుస్తున్నది ప్రిన్సిపల్ సెక్రటరీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులను అరెస్టు చేయడని తీవ్రంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు ఖండించారు . తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ సెక్రటేరియట్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు అరెస్టు చేసి వివిధ స్టేషన్లో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఐడెంటి కార్డు ఇవ్వాలి ఉద్యమకారులకు ప్రతినెల స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్నట్లు 25 వేల పెన్షన్ ఇవ్వాలి తెలంగాణ ఉద్యమకారులకు నివాసయోగ్యమైన 250 గజాల స్థలం మరియు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి ప్రభుత్వము చట్టబద్ధత కలిగిన కమిటీని ఏర్పాటు చేయాలి హైదరాబాదులో తెలంగాణ ఉద్యమకారుల కు తెలంగాణ భవన్ నిర్మాణం కొరకు రెండెకరాల భూమి మరియు 50 కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బచ్చుల పద్మాచారి పగడాల నరేందర్ లింగానబోయిన సతీష్ బత్తిన మధు గౌడ్ నెలవెల్లి వెంకటేశ్వరావు భుక్య శ్రీనివాస్ నాయక్ కొండ్రు రజనీకాంత్ అజ్మీరావీరన్న బానోతు రాంబాబు గొట్టిపర్తి శ్రీనివాస్ మోత్కురి వెంకటాచారి అశోక్ సింగ్ గాజుల రవి ఎస్ కే యాకూబ్ గాలి రాము ఇనుప శీను కొట్టే ఉపేందర్ ఇనుప సుందర్రావు పసుపులేటి శ్రీనివాస్ రాజు బాబురావు తదితరులు పాల్గొన్నారు .



# హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**చౌటుప్పల్. ఏప్రిల్ 18.క్రైమ్ మిర్రర్ :** ఈనెల 19న జరగనున్న మహా హిందూ సమ్మేళనం ప్రచార నిమిత్తం చౌటుప్పల పురవీధుల గుండా హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు . బైక్ ర్యాలీని హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు కేవీబి కృష్ణారావు ప్రారంభించి హిందూమత సమ్మేళన విజయవంతం చేయుట కొరకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. హిందూ సమ్మేళనానీకి ముఖ్య అతిథిగా త్రైలింగ ప్రాంత సామాజిక సంఘటన సేవవ్రతి వాసు దేవానంద సరస్వతి, ముఖ్య వక్కగా జిన్నా సత్యనారాయణరెడ్డి, సామాజికవేత్త పర్వతం సంధ్యారాణి విచ్చేయుచున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొసనం రామ్ రెడ్డి, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు డాక్టర్ వేముల నరసింహ, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కర్నాటి శ్యాం ప్రసాద్, సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షులు మురళి , శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు బడుగు జయప్రకాష్, మహిపాల్ రెడ్డి, జక్కర్తి శేఖర్ బత్తిని రఘు గౌడ్ విశ్వనాథ్ శ్రీనివాస్ బిజిలి నరేష్ , మునుకుంట్ల సత్యనారాయణ, గుర్రం వెంకటేశం, కాంసెట్టి చంద్రశేఖర్, భీమిడి మోహన్ రెడ్డి, బడుగు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీనగర్లో 19న హిందూ సమ్మేళనం....

ప్రముఖుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** 'మనమంతా హిందువులం, అదే మన అనుబంధం' అనే నినాదంతో ఈ రోజు ఆదివారం సాయంత్రం 5:30 నుంచి 8:30 గంటల వరకు మాతృశ్రీనగర్ కమ్యూనిటీ హాల్ మైదానంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం జరగనుంది. హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే సంకల్పంతో మాతృశ్రీనగర్ హిందూ సమ్మేళన ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సదేహా ఫౌండేషన్ స్థాపకురాలు శిల్పా దీది, విశిష్ట అతిథిగా హిందూ జనశక్తి నుంచి లలిత్ కుమార్ హాజరుకానున్నారు. ప్రముఖుల ప్రసంగాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమానంతరం ప్రసాదం స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. 'గడప లోపలే కులం, గడప దాటితే హిందువులం, మనమంతా బంధువులం' అనే సందేశంతో అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# లెంకలపల్లిలో క్రికెట్ జోరు..

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.

ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ చేతుల మీదుగా ప్రారంభం..




**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్) :** మర్రిగూడ మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో క్రీడా ఉత్సాహం ఉప్పొంగింది. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో, ఈఎల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ సేవా తత్పరులు ఇరుగుదిండ్ల భాస్కర్ (ఈఎల్వి భాస్కర్)కు స్థానిక యువత డీజే హోరుతో ఘనస్వాగతం పలికారు. రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించిన అనంతరం, ఆయన స్వయంగా బ్యాట్ పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి, ఎదగాలన్నదే తన ఆకాంక్ష అని, యువతను సన్మార్గంలో నడిపించేందుకు, క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నిరంతరం సమాజ సేవలో ఉంటూ, పేదలకు అండగా నిలుస్తున్న భాస్కర్ గారు, క్రీడల పట్ల చూపుతున్న మక్కువను స్థానికులు కొనియాడారు. ఆయన అందిస్తున్న ప్రోత్సాహం కేవలం ఆటలకే పరిమితం కాకుండా, విద్య, ఆరోగ్య రంగాల్లో కూడా విస్తరించి, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతోందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్లో విజేతలకు మొదటి బహుమతిగా 50,016 రూపాయలు, రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 25,016 రూపాయలను అందించనున్నట్లు ఆయన ప్రకటించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో మెలగాలని, గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. మైదానంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, అంపైర్ల నిర్ణయమే ఫైనల్ అని భావించి, నిబంధనలకు కట్టుబడి ఆడాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి క్రీడాకారుడు తగినంత నీటిని తీసుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఈఎల్వి ఫౌండేషన్ ఇంచార్జ్ ఐ.నరసింహ గౌడ్ పర్యవేక్షణలో టోర్నమెంట్ నిర్వహణ సాగుతున్నాయి.. ఈ ప్రారంభోత్సవంలో స్థానిక సర్పంచ్ ఐతగోని పద్మ వెంకటయ్య, ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఎం.సతీష్ అశోక్, వెంకటేష్, శ్రీకాంత్, కిరణ్, కృష్ణ,ఎ. సతీష్,నరసింహ తదితరులు పాల్గొని క్రీడల విజయవంతానికి కృషి చేస్తున్నారు. ఈ క్రీడా సంబరం లెంకలపల్లి పరిసర ప్రాంతాల్లో ఒక పండుగ వాతావరణాన్ని నెలకొల్పింది.

# వేసవి కాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

మహమ్మదాపురం గ్రామ సర్పంచ్ బోడ మంజు రవి నాయక్




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు క్రాస్ రోడ్డు సమీపంలో మహమ్మదాపురం గ్రామ సర్పంచ్ బోడ.మంజూ రవి నాయక్ ఆధ్వర్యంలో ఎండ కాలంలో ఎండల తీవ్రతపై ప్రజల కోసం చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రధాన రహదారిగా ఉన్నా ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణికులు బాటసారిలు ప్రయాణించి వారి కోసం ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ బోడ మంజూ అన్నారు రోడ్డుపై వెళ్ళే ప్రయాణికులకు బాటసారులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలఅన్నరు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి వార్డు సభ్యులు తోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ నాయక్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రం సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ రమాదేవి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలో వేసవిని దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉపశమనం పొందడానికి గ్రామ పంచాయతీ అధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేశారు..సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు, ప్రారంభించి మాట్లాడారు...ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.చలివేంద్రం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు..గ్రామస్థులు వార్డు సభ్యులు పాల్గొన్నారు..

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 180 వారం అన్నదానం కార్యక్రమం....



**చందా నగర్ క్రైమ్ మిర్రర్ :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 180వ వారం అన్న ప్రసాదం హోప్ ఫౌండేషన్ అన్నే అపర్ణ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ కొండ విజయ్ కుమార్ కు అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్ రమాదేవి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు గ్రామ పంచాయతీ పరిధిలో రెండవ వార్డులో పంచాయతీ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ప్రారంభించారు. సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి,.వార్డు సభ్యులు యాసరానీ రాములు, పందుల గంగాధర్, నారగొని జగన్,పందుల లింగస్వామి, భీమనపల్లి కిరణ్,,గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో తెలంగాణ రైతు సంఘం 3వ రాష్ట్ర మహాసభలు

- ఏప్రిల్ 23, 24 ,25 తేదీలలో....
- రైతు సంఘం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి పిలుపు

**క్రైమ్ మిర్రర్,ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 23, 24 ,25 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగే 3వ రాష్ట్ర మహాసభల కరపత్రాలును రైతు మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ రెడ్డి ఆవిష్కరణ చేశారు.అనంతరం మాట్లాడుతూ భారతదేశం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు, బహుళజాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకొని విత్తన సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమత్వాన్ని, స్వావలంబనను, అమెరికాకు అప్పగించిందని చారిత్రాత్మక రైతుల పోరాట నేపథ్యంలో డిసెంబర్ 9 , 2021 నాటి లేఖలో కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, అన్ని పంటలకు సీ 2+50% (ఎఅఅఅఎబఎ జూతీఅఎవ తీజవ )ఎంఎస్పీ చట్టాన్ని అమలు చేయడంపై మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఒప్పందాన్ని అమలు చేయడం లేదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని జిఎస్టి వసూళ్లలో 60 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతాంగంపై పెనుభారాలు మోపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై ఈ రాష్ట్ర 3 వ మహాసభలలో సమగ్రంగా



చర్చించి దిశా నిర్దేశం చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అనేక రైతాంగ హక్కులపై ఉద్యమాలను నిర్వహించామని ముఖ్యంగా భూ నిర్వాసితులు, పోడు భూముల రైతుల పట్టాలు, హక్కులకై ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించామని తెలిపారు.మూడో మహాసభల సందర్భంగా ఏప్రిల్ 20, 21 తేదీల్లో అన్ని గ్రామ మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, మహాసభల ప్రారంభ సూచకంగా రైతు సంఘం జెండాలను ఆవిష్కరించాలని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో జరిగే మూడు రోజుల మహాసభలకు ఆల్ ఇండియా కిసాన్ సభ అఖిల భారత అధ్యక్షులు అశోక్ ధావలే ,ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తో పాటు జాతీయ రాష్ట్ర రైతు ఉద్యమ నాయకులు పాల్గొనే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మల్లారెడ్డి,రాసమల్ల బలరాం, వేముల బిక్షం ,జైన్ శ్రావ ను, వేముల విజయ,సామ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపహాడులో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)దఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామం శనివారం రోజున సర్పంచ్ సుంకరి మంజుల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బత్తిని నరేష్,వెలుగు ఏపీఎం బోదాసు నర్సింహా, వెలుగు సీసీలు హరిబాబు, కొమురయ్య, ఏఈఓ వేణు, సంఘ బంధం అధ్యక్షురాలు పోకల ఉమా, కార్యదర్శి పందుల అనిత, కోశాధికారులు ఆకుల స్వప్న, అకౌంటెంట్ పందుల శ్యామల, మహిళలు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు,రైతులు, గ్రామస్తులు కాలే మల్లేష్,ఎండీ యూసఫ్,



మిర్యాల బీరయ్య, గజ్జెల్లి శంకరయ్య, సుగురి హరిబాబు,ఉపేందర్, పెంటయ్య, కృష్ణమూర్తి, నరేష్, సుధాకర్, నర్సయ్య, రాము, బీరయ్య, మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపహాడ్ గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉప్పలపహాడ్ గ్రామంలో ఐకెపి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం సర్పంచ్ చిన్నం బీరప్ప చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కొత్తగా నెలకొల్పిన ఐకెపి సెంటర్ ను ప్రతి రైతు వినియోగించుకోవాలని అలాగే చుట్టుపక్కల ఉన్న గ్రామాలైన పారుపల్లి,మోదుబావి గూడెం,టీ రేపాక రైతులు వినియోగించుకోవాల్సిందిగా కోరనైనారు.రైతులు దళారులకు ధాన్యం ఇచ్చి మోసపోవద్దని కోరినారు.ఈ కార్యక్రమంలో టీ రేపాక సర్పంచ్ బండ శీను, పారుపల్లి సర్పంచ్ మాధవి శ్రీనివాస్,ఉప్పలపహాడ్ ఉపసర్పంచ్ మర్యాల స్వరాజ్యలక్ష్మి, గ్రామ సంఘ బంధం అధ్యక్షురాలు తీగల స్వప్న,వార్డు సభ్యులు గంగాపురం పరమేష్ ,చిన్నం శ్రీనివాస్ ,రాంపాక నరసయ్య, ఆత్మకూరు(ఎం)నరసింహ,సీసీలు కొమురయ్య,హరిబాబు,లోడి వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీలు మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా, గ్రామ నాయకులు,రైతులు లగ్గాని బాలరాజు,సాయి రెడ్డి మల్లారెడ్డి, సాయి రెడ్డి చంద్రారెడ్డి,తీగల అశోకు,గంధమాల శ్రీను,లోడి బిక్షం,లోడి శ్రీకాంత్,గుమ్మడిల్లి సోమ మల్లయ్య,మహమ్మద్ ఇక్బాల్,లగ్గాని వెంకన్న, చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల రైతులు,హమాలీ కూలీలు,ఐకేపీ సెంటర్ నిర్వాహకులు మర్యాల నాగభూషణ్ గుప్త,చిన్నం అలివేలు,గ్రామ కారోబార్ కడగంచి ఆంజనేయులు, మహిళా రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**అందించిన తాజామాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించిన కీసర గోరయ్య ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ,ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్,వార్డు సభ్యులు భాషబోయిన పాండు, వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ, కోర్నొప్పుల మహేష్, తుమ్మలగూడెం యాదయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి ,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్,జిల్లా నాయకులు మోతె యాదిరెడ్డి,అఖిలపక్ష నాయకులు భాషబోయిన రాములు,ఏట ప్రభాకర్ రెడ్డి, కందుల సంతోష్ కుమార్, బండ బీరయ్య ,హనుమంతుల తిరుమలేష్ ,సిద్ది వెంకటాచార్యులు, పెసర మల్లారెడ్డి ,ఏట కృష్ణారెడ్డి ,ఉప్పల నవీన్ ,నార్కట్పల్లి ప్రేమ్ కుమార్, నిమ్మల యాదయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన భాలమణి భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో శనివారం రోజున ఉదయం స్థానిక బాలికల హాస్టల్(ఆర్పీ ఆర్పీ)ను సందర్శించి వసతులు పరిశీలించి, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసినారు మరియు మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించవలసినదిగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్, కమిషనర్ కె శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కోమల్ల మౌనిక హరీష్, పస్తం అంజనేయులు,జూకంటి సంపత్,జెట్ట నీరజ పాల్గొన్నారు.





# రోజుకు ఎంత కూలో తెలియని అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు

- మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదు
- చట్ట రక్షణ కోసం,సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసిన కార్మికులకు ఐదు వారాలు పనిచేసిన రోజుకు ఎంత కూలీ వస్తుందో తెలియని అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మోడీ తీసుకొచ్చిన విబీ జిరాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. శనివారం తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ 2005లో చట్టం వచ్చినప్పుడు కార్మికుల రక్షణ కోసం అనేక హక్కులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కల్పించారని తెలిపారు. కాని మోడీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విబి- జి రామ్ జి చట్టంలో కార్మికులకు సంబంధించిన హక్కులు మొత్తం కూడా తీసి వేసారని తెలిపారు. ఆనాడు ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లు ఇచ్చి, తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్టు, ఎంత కూలీ వస్తుందో తెలియజేయడానికి పే స్లిప్పులు, వారం వారం డబ్బులు చెల్లింపు, వేసవిలో అదనంగా డబ్బుల చెల్లింపు చేసేవారని కానీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ రద్దు చేశారని విమర్శించారు. దీనితో ఉపాధి హామీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ ప్రాణాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, 200 రోజుల పని దినాలకు పెంచి, రోజు కూలీ 800లకు పెంచాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నూటికి 95 శాతం మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాతనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని కరోనా కష్టకాలంలో కూడా ఉపాధి హామీ ఉపాధిని చూపి ప్రజలను రక్షించిందని తెలిపారు. ఇలాంటి రక్షణ కవచంగా ఉన్న ఉపాధి హామీని కొత్త కొత్త జీవోల పేరుతో మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కుట్రలను గ్రామీణ మహిళలు సంఘటితంగా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం ,రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య ,సిఐటియు జిల్లా నాయకులు గడ్డమీది నరసింహ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సిల్వర్ పెంటయ్య,గుండెబోయిన వెంకటేశం, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత ,మేటు కోట బిక్షపతి, ఉపాధి హామీ కూలీలు భూక్య లక్ష్మి ,సంతోష ,యాకూబ్, నరసమ్మ ,పెంటమ్మ ,నర్సింలు, బాల్ నరసింహ ,రాజు ,సరేష్, తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ కళాశాలలో వ్యర్థాలను సంపదగా మార్చే ఆవిష్కరణ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి హాజరు**



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 18:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో తెలంగాణ జాతీయ హరిత దళం (తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ) ఆధ్వర్యంలో " ఏకో బజార్ - వేస్ట్ టు వెల్త్ హ్యాకతాన్( వ్యర్థాలను సంపదగా మార్చే ఆవిష్కరణ) 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. వివిధ ఇంజనీరింగ్, ఫార్మసీ ,ఎంబిఏ కాలేజీలకు చెందిన విద్యార్థులు పేపర్ క్రాఫ్ట్ , హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, మట్టి విగ్రహాల తయారీ, సీడ్ బాల్ తయారీ, సలాడ్స్ మరియు ఆర్గానిక్ ఆహార పదార్థాలు , రసాయన రహిత వస్తువులు వర్క్ షాప్ లు నిర్వహించి విద్యార్థులు పర్యావరణ హితమైన అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై ప్రయోగిక జ్ఞానం పొందడం జరిగింది .ఏకో క్లబ్ కార్యక్రమాలు విద్యార్థులలో పర్యావరణ చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది అని కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు మొదటి బహుమతి బత్తుల జ్యోతి రెండవ బహుమతి ఎం భాగ్యమ్మ ప్రోత్సాహక బహుమతి కడారి నికిత,తాళ్లపల్లి సింధు వారికి కళాశాల చైర్మన్ ఏ. ప్రభాకర్ రెడ్డి ,డైరెక్టర్లు సోమచంద్ , పి. గోవర్ధన్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ. ప్రభాకర్ రెడ్డి , డైరెక్టర్లు సోమచంద్ పి. గోవర్ధన్ రెడ్డి , యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఎం.ఎస్. సరిత , యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. అంపటి శ్రీనివాస్ ఏఓ పి. సునీత , హెచ్ఓడి జి. సురేష్ గారు, ఉపాధ్యాయ బృందంలోని వి. రాధ, సంపత్, నాగరాణి, యమునా, ఉమారాణి, ప్రవీణ, మహమ్మద్ ఖలీల్ ,ముస్తఫా, సబియా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీవిద్యార్థులు ఉత్సాహంగా స్పందించారు.

# ఇస్రాజ్‌పల్లి అంగన్వాడీ కేంద్రంలో పండుగలా 'పోషణ్ పక్వాడా'

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం ఇస్రాజ్‌పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలు జరిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటలు, ప్రీ-స్కూల్ మెటీరియల్ ద్వారా పిల్లలకు విద్యాబోధన చేసే విధానాన్ని తల్లులకు ప్రదర్శించి చూపించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ శ్రీరాముల రాజ మల్లయ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్డు సభ్యురాలు వసంత, టీచర్లు పద్మ, సత్యమ్మ, ఏఎన్ఎం లావణ్య, ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న కూలీల ఫీల్డ్ అసిస్టెంట్ మూడు నెలల వేతనాలు చెల్లించాలి

**సిర్పంగి స్వామి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ల 3 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.శనివారం సుంకిశాల గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమని వెంటనే వారి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అనేక షరతులతో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తూ కూలీలకు పనులు లేకుండా చేసే చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు, ఉదయం మధ్యాహ్నం తోపాటు గ్రూప్ వారిగా మూడు సార్లు ఫోటో క్యాప్చర్ లతో కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కూలీలు పనులు చేసే ప్రదేశంలో ప్రభుత్వం నీడకు టెంట్ మరియు మంచినీళ్ల సౌకర్యాల్ని కల్పించడం లేదని కూలీలే మంచినీటిని తీసుకుపోయిన మంచినీటికి ఇవ్వవలసిన డబ్బులను చెల్లించడం లేదని కూలీలను ఇబ్బందులకు గురిచేసి పనులకు ఎవరు రాకుండా చేయాలని ప్రభుత్వ కుట్ర సరైంది కాదని అన్ని సమస్యలపై ఏప్రిల్ 21 వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీవో, తహసిల్దార్, ఉపాధిహామీ కార్యాలయాల ముందు ధర్నాలకు పిలుపునిచ్చిందని 21 వ తేదీన జరిగే ధర్నాలో కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగ బాలయ్య, ఈర్లపల్లి నరసింహ, పోలేపల్లి స్వామి, వ్యవసాయ కూలీలు లక్ష్మమ్మ, అలివేలు, అనురాధ, వెంకటమ్మ, పవిత్ర, మంజుల, సునీత, అండాలు, పద్మ, రజిత, అశ్విని, హేమలత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ద్రోహి కాంగ్రెస్

**తుర్కయంజాల్‌లో ఇండీ కూటమి దిష్టిబొమ్మ దహనం**



**తుర్కయంజాల్, ఏప్రిల్ 18:** పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ తుర్కయంజాల్‌లో బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. బీజేపీ తుర్కయంజాల్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేశారు. సాగర్ రోడ్డుపై బైఠాయించి, రాస్తారోకో నిర్వహించారు. బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 33% రిజర్వేషన్లతో మహిళల అభివృద్ధికి బాటలు వేస్తుంటే... కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి కుట్రపూరితంగా అడ్డుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మహిళా ద్రోహులుగా నిలిచిపోయారని మండిపడ్డారు. ప్రతీ తల్లి, అక్కా, చెల్లికి ఇది అవమానకరమైన రోజన్నారు. త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమికి బుద్ధి చెప్తారన్నారు. డీలిమిటేషన్ విషయంలో బీజేపీకి క్రెడిట్ వస్తుందన్న అక్కసుతోనే బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని నరసింహారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, తూళ్ల నరసింహగౌడ్, కొంద్రు పురుషోత్తం, బలదేవరెడ్డి, కరాడి శ్రీలత అనిల్ కుమార్, లక్ష్మి, భిక్షపతి, మల్లెల ప్రేమ్ సాయి, కొలను రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, గుండా కృష్ణ, కంచనాని దాసు, ధార వెంకటేశ్, నాగరాజు, మారగోని విశాల్, కుంభం శివ తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేతలపై ఎమ్మెల్యే ఆగ్రహం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ సర్కిల్ పరిధిలో జీహెచ్ఎంసి అధికారులు రోడ్లకు ఇరువైపుల నిర్మించుకున్న నిర్మాణాలను ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సబబు కాదని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ఎలాంటి నోటీసులు లేకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బడంగ్ పేట్ సర్కిల్ బాలాపూర్ చౌరస్తా నుండి నాదర్ గుల్ ప్రధాన రహదారికి ఇరువైపుల రోడ్లను ఆక్రమించి వేసిన రేకుల షెడ్లు, ర్యాంపులు, మెట్ల ను జీహెచ్ఎంసి అధికారుల కూల్చివేతలను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్థానిక బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పరిశీలించారు. కూల్చివేతల్లో సరైన పద్ధతి పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు సమాచారంతో పాటు కొంత సమయం ఇచ్చి కూల్చివేతలు చెట్టాలన్నారు. ఇష్టం వచ్చినట్లు ఆస్తులను ధ్వంసం చేయడం భావ్యం కాదని, రోడ్డు విస్తరణ మ్యాపు ప్రకారం ముందస్తుగా నోటీసులు ఇచ్చి స్తంభాలను తొలగించి రోడ్డు విస్తరణ సమయంలో ఇరువైపులా ఉన్న వాటిని తొలగించాలని, ఇవేవి లేకుండానే జీహెచ్ఎంసి అధికారులు తమకు ఇష్టం వచ్చినట్టుగా పోలీసు బందోబస్తుతో ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడం మంచిది కాదని హెచ్చరించారు. రోడ్డు విస్తరణ పై ఒక రెండు రోజుల్లో అధికారులతో చర్చించి తగిన పరిష్కారం ఆలోచిస్తామని అప్పటివరకు ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని అధికారులను ఆదేశించారు.




# జనగణన సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ తరగతులు

**స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 18,క్రైమ్ మిర్రర్ :** జనగణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన జనగణన మొదటి దశ శిక్షణ తరగతిలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు పాల్గొని మాట్లాడుతూ.. శిక్షణ ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సుమారు 50 మంది ఎనుమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారని ఆయన తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని అధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు శని, సోమ,మంగళవారాల రోజుల్లో కూడా కొనసాగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీఓ,యం ఈ ఓ, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# భూదాన ఉద్యమ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భూదాన ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు కుమార్ రెడ్డిలను శాలువాతో సన్మానించారు.

# మంచి పోషక ఆహారం తీసుకోవాలి : సర్పంచ్ రామలింగయ్య

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** విలువలతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని సర్పంచ్ అద్దంకి రామలింగయ్య అన్నారు..కొరటికల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషన్ పక్వాడ్ నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని వివరించారు..పోషకాహారం లేకుండా జాగ్రతలు వహించాలని,సెల్ ఫోన్ వాడటం వల్ల ఇబ్బందులు జరుగుతాయని,సెల్ వాడకూడదని మహిళలతో సర్పంచ్ ప్రతిజ్ఞ చేయించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ విటమిన్స్ వున్న పదార్థాలను తీసుకోవాలని సూచించారు..సూపర్వైజర్ ఏం నాగమణి,అంగన్వాడి టీచర్లు బి అండాలు, సి హెచ్ కే యాదయ్య,ఆశా వర్కర్లు పాల్గొన్నారు..



# మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా భాజపా ఆధ్వర్యంలో ధర్నా

**ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ మహిళల పట్ల ద్వంద్వ విధానాలను అవలంబిస్తుందని, అందుకు నిదర్శనమే నిన్న జరిగిన బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన తీరు అర్థం అర్థమవుతుందని వారు ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో,జిల్లాలో, మండలంలో,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,ఎంపీలను అడ్డుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలను గౌరవించే కనీస మర్యాద కూడా లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మందుల లక్ష్మి,జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ,అశోక్ రెడ్డి,తానేష,రాసవెంకట్ నరసింహ,రామ నర్సు,నాగయ్య, ఆనంద్,పద్మా రెడ్డి, మండల మహిళా నాయకులు అండాలు, అనిత,మండల పదాధికారులు నాగరాజు, అమరేందర్,రంజిత్ రెడ్డి,లింగస్వామి, దయాకర్,వార్డ్ మెంబర్ అరుణ్, మండల నాయకులు మహేష్,మత్స్యగిరి, జంగయ్య,వెంకటేశం, రవి,శేఖర్,రాజేశ్వర చారి,లింగస్వామి, సురేష్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు భేరీల బహుకరించిన సవేంధర్ రెడ్డి



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండలం ఎర్రపహాడ్ శ్రీకృష్ణ యాదవ సంఘానికి పాత సూర్యాపేట గ్రామ నివాసి, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి తన కుమారుడైన సామ జనమేజయేందర్ రెడ్డి పేరున రూ. 26 వేల విలువైన 4 ఇత్తడి భేరీలను, నాలుగు జోల్ల తాళాలు, కాళ్ల గజ్జెలతొ కూడిన సామాగ్రిని బహూకరించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు దాతను ఘనంగా సన్మానించి, గంగమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల నూకల అంజయ్య ,సారగొల్ల కోడి రామచంద్రయ్య , యాదవ సంఘ సభ్యులు గాడుదుల స్వామి, కొమ్మనబోయిన లింగయ్య, అశోక్, చీమల లింగయ్య, కోడి అవిలయ్య, నూకషల లక్ష్మయ్య, చీమల అవిలయ్య, ఆవుల విష్ణుమూర్తి, కోడి అశోక్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కి ఘన సన్మానం

**సన్మానించిన జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి**



**క్రైమ్ మిర్రర్,హుజూర్ నగర్ (నేరేడుచర్ల):** బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందిన రమణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జిన్నారెడ్డి శ్రీనివాస రెడ్డి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన రమణారెడ్డి ఇలాగే అంచెలంచెలుగా ఎదిగి మరిన్ని పదవులు పొందాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ కు 55 ఇంచుల కలర్ టీవీ ను జిన్నారెడ్డి ఫౌండేషన్ నుంచి అందిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ బాబు, మాజీ కౌన్సిలర్ కుంకు శ్రీనివాసరావు, రబ్బాని, బ్యాంక్ సైదులు, ధీరావత్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల కూల్చివేత

**ఒక్కరోజే 313 నిర్మాణాల తొలగింపు**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బాలాపూర్ చౌరస్తా నుండి బడంగ్‌పేట్, నాదర్‌గుల్ మీదుగా ఆదిభట్ల హెచ్ఎండబ్ల్యుఎస్ పంప్ హౌస్ వరకు ఉన్న పది కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా భారీ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం బడంగ్పేట్ సర్కిల్ అధికారులు ట్రాఫిక్ మరియు పోలీస్ శాఖ అధికారుల సహకారంతో నిర్వహించారు. ఈ రోడ్డు ఇరువైపులా ఉన్న 313 ఆక్రమణలు తొలగించబడ్డాయి. 222 తాత్కాలిక నిర్మాణాలు, 101 శాశ్వత నిర్మాణమైన మొత్తం 313 అక్రమ నిర్మాణాలను తొలగించడంతోపాటు 250 అనధికార ఫ్లెక్స్ బ్యానర్లు, 45 అడ్వర్టైజ్‌మెంట్ బోర్డులు, మరియు 12 లాలీపాప్ బోర్డులు కూడా తొలగించారు. కూల్చివేసిన శిధిలాలను తొలగించుటకు సుమారు 45 ట్రాక్టర్లను ఉపయోగించడం జరిగింది.



# హిందూ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** మే నెల 2వ తేదీన జరగబోయే హిందూ సమ్మేళనం కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ను శనివారం హఫీజ్ పేట లో జరిగిన హిందూ ధర్మ సమ్మేళనం సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట హిందూ సమ్మేళనం ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు అలాగే హిందూ సభకు సంబంధించిన మొదటి చందా రూ .25,000/- బి ఎల్ వై చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బోయిని మహేష్ యాదవ్ హిందూ సమ్మేళనం సభ్యులకు ఇచ్చి మొదటి రశీదు పొందడం జరిగింది. వచ్చే మే 2తేదీన హిందూ సమ్మేళనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో హిందువులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ డాక్టర్ భూషణ్ జి, కమిటీ అధ్యక్షులు ఆచారి , అధ్యక్షులు నరహరి పటేల్ , ముఖ్య సలహాదారులు బాలింగ్ యాదగిరి గౌడ్ , కృష్ణ యాదవ్ , వెంకటేష్ గౌడ్, నరేందర్ గౌడ్, కుమ్మరి శ్రీశైలం, విక్రాంత్ రెడ్డి, సంజీవరెడ్డి, సుధాకర్, సంజు, సురేష్, సంతోష్ గౌడ్, సాయి, మన్నె వెంకటేష్, వాసు, మనోజ్ యాదవ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి సిపిఐ కార్యక్రమం



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చీకటిమామిడి గ్రామంలో సిపిఐ నిధి సేకరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, సిపిఐ జిల్లా కమిటీ మెంబర్ సురిగి చలపతి,మండల కార్యదర్శి చాపల శ్రీను ,మండల కార్యవర్గ సభ్యులు ఈదులకంటి కైలాసం, తాటికొండ సైదులు,చింతల వెంకటయ్య 04 వా వార్డ్ మెంబర్ ఎరుకొండ భాగ్యలక్ష్మి నగేష్ పులకరం పాపయ్య మేడి చంద్రయ్య పుల్కరం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...!



**జగిత్యాల జిల్లా బ్యూరోక్రైమ్ మిర్రర్):** కోరుట్లలో నూతన కోర్టు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జస్టిస్ రేణుక యారా. కోరుట్ల పట్టణానికి నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి అండ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించేందుకు వచ్చినా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారా. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. హైకోర్టు జడ్జికి ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ నూతన కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.